నేటి నిజం

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తాలిబన్లు ఇచ్చిన మాట తప్పారు: అఖిలపక్ష సమావేశంలో జైశంకర్

న్యూఢిల్లీ, ఆగష్టు 26: ఆఫ్ఘనిస్థాన్(ంటణఫ్ఘజీనితిబబిజీని)లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, భారత ప్రభుత్వం చేపడుతున్న తరలింపు చర్యలపై కేంద్రమంత్రి జైశంకర్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితిపై వివిధ పార్టీల నేతలకు ఆయన వివరించారు. ఆఫ్ఘన్‌లో ప్రస్తుతం సంక్షోభం చాలా తీవ్రంగా ఉన్నదని, సాధ్యమైనంత ఎక్కువ మందిని అక్కడి నుంచి తరలించడానికి ప్రయత్నిస్తున్నామని జైశంకర్ చెప్పారు. బుధవారం 35 మందిని ఇండియాకు తీసుకొచ్చినట్లు తెలిపారు. అయితే ఖతార్ రాజధాని దోహాలో జరిగిన శాంతి ఒప్పందంలో తాలిబన్లు తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఈ సందర్భంగా జైశంకర్ అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న వారిని తరలించడమే తక్షణ కర్తవ్యమని అఖిల పక్ష నేతలతో ప్రభుత్వం పేర్కొన్నది. దీర్ఘకాలికంగా ఆఫ్ఘనిస్తానీలతో స్నేహ సంబంధాలను ఆశిస్తున్నట్లు మంత్రి జైశంకర్ తెలిపారు.

హైదరాబాద్ శుక్రవారం 27-8-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 21 పేజీలు:4 వెల: రూ.1/-

దళితబంధు పథకానికి మరో రూ.500 కోట్ల నిధులు విడుదల

హైదరాబాద్ , ఆగష్టు 26: హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న దళితబంధు పథకం కోసం ప్రభుత్వం మరో రూ.500 కోట్లు విడుదల చేసింది. హుజూరాబాద్‌లో ఖర్చు చేయడానికి వీలుగా కరీంనగర్ కలెక్టర్ ఖాతాకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ గురువారం నాడు ఈ నిధులను బదిలీ చేసింది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ. 1,500 కోట్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే.తాజాగా విడుదల చేసిన రూ.500 కోట్లతో కలిపి మొత్తం రూ.2 వేల కోట్లు రిలీజ్ అయ్యాయి. మొత్తం రూ. 2 వేల కోట్లతో నియోజకవర్గంలోని దళితులందరికీ ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. దళితబంధు పథకం ప్రారంభోత్సవ సభలో సీఎం ప్రకటించిన రూ. 2వేల కోట్ల నిధుల లక్ష్యం గురువారం విడుదల చేసిన రూ. 500 కోట్లతో సంపూర్ణమైంది. పైలట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పూర్తిచేసుకున్నది. సీఎం ఆదేశాలతో పూర్తి నిధులు విడుదల కావడంతో ఇక దళిత బంధు పథకాన్ని నిబంధనలను అనుసరిస్తూ సీఎం ఆకాంక్షల మేరకు చక చకా అమలు చేయడమే మిగిలింది.

140 మంది హిందువు, సిక్కు ఆఫ్ఘన్లను అడ్డుకున్న తాలిబన్లు

కాబూల్, ఆగష్టు 26: ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్ విమానాశ్రయాని (ఐజీఎబీశ్రీ ంతితీజూనీతీబి) కి వెళ్లేందుకు వస్తున్న 140 మందిని తాలిబన్ల అడ్డుకున్నారు. వారంతా హిందువు, సిక్కు మతానికి చెందినవారని తేలింది. ఇండియన్ వరల్డ్ ఫోరమ్ అధ్యక్షుడు పునీత్ సింగ్ ఈ విషయాన్ని తెలిపారు. తాలిబన్ల ఇచ్చిన డెడ్‌లైన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో కాబూల్ నుంచి తరలివెళ్లేందుకు జనం ఎయిర్‌పోర్ట్‌కు తరలివస్తున్నారు. అయితే హిందూ, సిక్కు మతానికి చెందిన 140 మందిని ఇవాళ తాలిబన్లు అడ్డుకున్నట్లు ఇండియన్ వరల్డ్ ఫోరమ్ పేర్కొన్నది. దీని వల్ల కాబూల్ విమానాశ్రయం నుంచి ఇండియాకు రావాల్సిన వైమానిక దళ ప్రత్యేక విమానం నిలిచిపోయింది. బుధవారం రాత్రి విమానాశ్రయం వద్ద ఇండియన్లను తాలిబన్లు వెనక్కి పంపించినట్లు పునీత్ సింగ్ తెలిపారు.

ఎవరూ దేశం విడిచి వెళ్లవద్దు అంటూ మరో వైపు తాలిబన్లు స్థానికులను అభ్యర్థిస్తున్నారు. మరికొన్ని వారాల్లో ఏర్పాటు కానున్న ఇస్లామిక్ ఎమిరేట్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరుతున్నారు. తరలింపు ప్రక్రియ మొదలైన తర్వాత ఇప్పటి వరకు ఇండియా సుమారు 565 మందిని తరలించింది. దీంట్లో 175 మంది భారతీయ ఎంబసీ సిబ్బంది ఉన్నారు. దానికి తోడు 263 మంది భారతీయులతో పాటు 112 మంది ఆఫ్ఘన్ జాతీయులు కూడా ఉన్నారు.

సాంకేతిక అంతరాల్లేని సమగ్ర అంతర్జాల విద్యావిధానం అవసరం: ఉపరాష్ట్రపతి

-అన్ని రాష్ట్రాలు జాతీయ నూతన విద్యా విధానం అమలు దిశగా చొరవ తీసుకోవాలని ఆకాంక్ష
-గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యాన్ని మరింతగా అందుబాటులోకి తీసుకురావడం అత్యంత ఆవశ్యకం
-ఈ దిశగా కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల సద్వినియోగం జరగాలన్న ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు
-ఎడ్యు-టెక్ కంపెనీలు భారతీయ భాషల్లో మరిన్ని కోర్సులను రూపొందించి అందుబాటులోకి తీసుకురావాలి
-సామాజిక, ప్రాంత, దేశాభివృద్ధిలో ఉన్నత విద్య పాత్ర కీలకం
-భారతీయ విశ్వవిద్యాలయాల ప్రపంచీకరణ జరగాలని ఉపరాష్ట్రపతి సూచన
-విశ్వవిద్యాలయాల్లో సామాజిక విజ్ఞానం, మానవీయ శాస్త్రాల విభాగాలను మరింత బలోపేతం చేయాలి.
- ప్రతి విభాగంలోని వారికి సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండేలా చొరవతీసుకోవాలని సూచన
- కేంద్రీయ విశ్వవిద్యాలయం (అనంతపురం) స్థాపనా దినోత్సవంలో అంతర్జాల వేదిక ద్వారా ప్రసంగించిన ఉపరాష్ట్రపతి
- పోతన భాగవత శ్లోకాన్ని ఉదహరించిన కేంద్ర మంత్రికి అభినందనలు

న్యూఢిల్లీ, ఆగష్టు 26:అంతర్జాల విద్య, దూరవిద్యలో సమగ్ర విద్యావిధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని భారత గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. సమాజంలో ఉన్న సాంకేతిక అంతరాలను తొలగించి, సాంకేతిక వారథులను నిర్మించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమానమైన విద్యావకాశాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవశ్యకత ఉందని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వ చేపట్టిన భారత్ నెట్ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా అమలుపరచాలని ఉపరాష్ట్రపతి సూచించారు.

వెనుకబడిన వర్గాలకు కూడా సాంకేతికతను చేరువ చేయాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అవసరమైన ఎలక్ట్రానిక్ వస్తువులను అందించడంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను వినియోగించడాన్ని ప్రాధాన్యతగా గుర్తించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా కేంద్రీయ విశ్వవిద్యాలయం స్థాపనదినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అంతర్జాల వేదిక ద్వారా ఉపరాష్ట్రపతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక, ప్రాంత అభివృద్ధితోపాటు దేశ ఆర్థికాభివృద్ధిలో ఉన్నతవిద్య కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. అనంతపురంలోని ఈ విశ్వవిద్యాలయం జిల్లాతోపాటు రాయ లసీమ ప్రాంతంలోని యువత శక్తిసామర్థ్యాలను వెలికితీసి ఈప్రాంతాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆయన సూచించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగ స్వామ్యం వహించే విధంగా, విద్యారంగానికి మరింత ఊతమిచ్చే ఉద్దేశంతో వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ చొరవను అభినందించిన ఉపరాష్ట్రపతి, రాయలసీమ చరిత్రకు మూలమైన మహోన్నత విజయనగర సామ్రాజ్య వైభవ స్ఫూర్తితో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, భవిష్యత్ సవాళ్ళకు అనుగుణంగా ఈ విశ్వవిద్యాలయం విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. భారతదేశ విశ్వవిద్యాలయాల ప్రపంచీకరణ జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన ఉపరాష్ట్రపతి, అంతర్జాతీయంగా ఉత్తమ విద్యాసంస్థలు విశ్వవ్యాప్తంగా తెలివితేటలు కలిగిన విద్యార్థులను ఆకర్షిస్తూ వారి మేధస్సుకు మరింత పదునుపెడుతూ ఉత్తమ విద్యాసంస్థలుగా నిలుస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వారిలో భారతీయ విద్యార్థుల సంఖ్య ఎక్కువగానే ఉన్నాయని అభిప్రాయపడిన ఆయన, విద్యార్థుల శక్తి సామర్థ్యాలను తమ దేశపు ఆర్థికాభివృద్ధికి సద్వినియోగపరుచుకుంటున్నాయని, మనం సైతం ఇదే స్థాయికి చేరాలని సూచించారు.

విద్యార్థులు, అధ్యాపకులు కూడా వివిధ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలన్న ఉపరాష్ట్రపతి, భారతీయ విశ్వవిద్యాలయాలు గ్లోబల్ క్యాంపస్ (అంతర్జాతీయ ప్రాంగణాలు)లను ప్రారంభించేందుకు చొరవతీసుకోవాలన్నారు. తద్వారా మన వర్సిటీల బ్రాండ్ వాల్యూ పెరగడంతోపాటు భారతీయ విద్యావిధానానికి అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకొచ్చేందుకు వీలవుతుందన్నారు. ఇలాంటి అవకాశాల సృష్టి ద్వారా ఉపాధికల్పనకు, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి బాటలు పడతాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.భారతీయ భాషల్లో ఆన్‌లైన్ కోర్సుల కొరతను ప్రస్తావిస్తూ, ఎడ్యుటెక్ రంగంలోని ప్రైవేటు సంస్థలు, ప్రాంతీయ భాషల్లో కోర్సుల రూపకల్పనకు నడుంబిగించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల అఖిల భారత సాంకేతిక విద్యామండలి రూపొందించిన బహుభాషా (11 భారతీయ భాషల్లో) అనువాద సాంకేతికతను ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. ఈ దిశగా మరిన్ని ప్రయోగాలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక విద్య, అంతర్జాల విద్య సమాజంలోని కొందరికి మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని, అందుకే ఈ అంశాలకు సంబంధించి భారతదేశంలో విద్యను ప్రజాస్వామ్యీకరణ చేయాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి సూచించారు.గతంలో భారతదేశం విశ్వగురువుగా వెలుగొందిన విషయాన్ని గుర్తు చేసిన ఉపరాష్ట్రపతి, నలంద, తక్షశిల, పుష్పగిరి వంటి విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ విద్యార్థులకు మార్గదర్శనం చేశాయన్నారు. మరోసారి ఆ విశ్వగురు పీఠాన్ని భారత్ అధిరోహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషిచేయాలని ఆయన సూచించారు.గతేడాది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం ? 2020 (ఎన్ఈపీ) ద్వారా భారతీయ విద్యారంగంలో పరిపూర్ణమైన మార్పులు రానున్నాయని ఉపరాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. మానవీయ శాస్త్రం (హ్యూమానిటీస్), సామాజిక విజ్ఞానం (సోషల్ సైన్సెస్), నైతిక విలువలు, భారత జాతీయత తదితర అంశాలపై నూతన విద్యావిధానం ప్రత్యేకమైన దృష్టిసారించిందన్నారు. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయాలు కృత్రిమ మేధ, బిగ్ డేటా వంటి అధునాతన సాంకేతికతలను వినియోగించుకోవాలని సూచించారు.

ఇటీవల కాలంలో అభ్యాసన ప్రక్రియలో ఎన్నో సానుకూల మార్పులు వచ్చాయని, వీటన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి జరగాలన్నారు. విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో చొరవతీసుకునేలా, ప్రారంభం నుంచే వారిలో సృజనాత్మకతను ప్రోత్సహించేలా విద్యాసంస్థలు-పారిశ్రామిక సంస్థల మధ్య సమన్వయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి సూచించారు. దీంతోపాటుగా విద్యార్థులను సమాజంతో మమేకం చేసే వివిధ కార్యక్రమాలను కూడా చేపట్టాలన్నారు.

చదువుతో పాటు, విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకోవాలని దిశానిర్దేశం చేసిన ఉపరాష్ట్రపతి, ముఖ్యంగా రాయల కాలం నాటి భారతదేశ సాంస్కృతిక వైభవ ఘనతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఇటీవల హంపి పర్యటన గురించి ప్రస్తావించిన ఆయన, ఇలాంటి చారిత్రక ప్రదేశాల గురించి యువత తెలుసుకోవాలని, తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరుగుతాయన్నారు. యువతరం మనవైన విలువలను అందిపుచ్చుకుని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

టాలీవుడ్ డ్రగ్స్ కేసులో ఈడీ ఎవరిని ఎప్పుడు విచారిస్తుంది?

హైదరాబాద్ , ఆగష్టు 26:2017లో టాలీవుడ్‌లో సెన్సేషల్ క్రియేట్ చేసిన డ్రగ్స్ వ్యవహారం.. నాలుగేళ్ళ తర్వాత మళ్ళీ తెరపైకి వచ్చింది. ఈ కేసులో సుమారు 12 మందికి ఈడీ సమన్లు జారీ చేసింది. పూరీ జగన్నాథ్, రానా, రవితేజ, రకుల్ ప్రీత్ సింగ్, ఛార్మి, నవదీప్, ముమైత్ ఖాన్, తనీష్, తరుణ్, నందులతోపాటు రవితేజ డ్రైవర్ శ్రీనివాస్, ఎఫ్ క్లబ్ జనరల్ మేనేజర్‌లను ఈడీ విచారణకు హాజరుకావాలని నోటీసులలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

డ్రగ్స్ వ్యవహారంలోని మనీల్యాండరింగ్ కేసులో ఈడీ ఎవరెవరిని ఎప్పుడు విచారిస్తుందంటే..ఆగష్టు 31- పూరి జగన్నాథ్, సెప్టెంబర్ 2 - ఛార్మి, సెప్టెంబర్ 6 -రకుల్ ప్రీత్ సింగ్, సెప్టెంబర్ 8 - రానా దగ్గుబాటి, సెప్టెంబర్ 9 - రవితేజ, సెప్టెంబర్ 9 - శ్రీనివాస్ (రవితేజ డ్రైవర్), సెప్టెంబర్ 13 - నవదీప్, సెప్టెంబర్ 13 - ఎఫ్ క్లబ్ జీఎం, సెప్టెంబర్ 15 - ముమైత్ ఖాన్, సెప్టెంబర్ 17 -తనీష్, సెప్టెంబర్ 20- నందు, సెప్టెంబర్ 22 - తరుణ్

కేరళ కేసులే 51 శాతం: కేంద్ర ఆరోగ్యశాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 26:దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 46 వేల కొత్త కరోనా పాజిటివ్ (అనీతీనీనిజీ ఖనీబతిబితిలవ) కేసులు నమోదు అయ్యాయని, దాంట్లో 58 శాతం కేసులు కేరళ రాష్ట్రంలోనే ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ తెలిపారు.

ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగితా అన్ని రాష్ట్రాల్లో కేసుల సంఖ్య తగ్గుతున్నట్లు ఆయన వెల్లడించారు. కేరళలో యాక్టివ్ కేసుల సంఖ్య లక్ష దాటిందని, ఇక మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఏపీల్లో లక్ష లోపే కేసులు ఉన్నాయన్నారు. అయితే దేశవ్యాప్తంగా ఉన్న కేసుల్లో 51 శాతం కేసులు కేరళ, మహారాష్ట్రలో 16 శాతం కేసులు ఉన్నట్లు తెలిపారు. మిగితా రాష్ట్రాలన్నీ కేవలం 5 శాతం లోపే ఉన్నట్లు చెప్పారు. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 80 లక్షల టీకా డోసులను ఇచ్చినట్లు భూషణ్ వెల్లడించారు.

ఆర్బీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అజయ్ కుమార్

న్యూఢిల్లీ, ఆగష్టు 26: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) (ఖీవబవతీలవ ఃజీనిఎ్రాట ఎనిటతిజీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అజయ్ కుమార్‌ను నియమించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అతడి నియామకం ఆగస్టు 20 నుంచి అమల్లోకి వచ్చింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియామకానికి ముందు ఆయన న్యూఢిల్లీలోని రీజనల్ డైరెక్టరేట్‌లో రీజనల్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. కరెన్సీ మేనేజ్‌మెంట్, ఫారిన్ ఎక్స్ఛేంజ్ డిపార్ట్‌మెంట్, ప్రిమిసెస్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా అజయ్ కుమార్ బాధ్యతలు చూస్తారు. సెంట్రల్ బ్యాంక్‌లో అజయ్ కుమార్‌కు మూడు దశాబ్దాల అనుభవం ఉన్నది.

పాట్నా విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ, ఇక్వాయ్ నుంచి ఎంఎస్, బ్యాంకింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్, రీసెర్చ్ నుంచి సర్టిఫైడ్ బ్యాంక్ మేనేజర్ కోర్సులు చదివారు.

చికాగోలోని కెల్లోగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను కూడా పూర్తిచేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్టిఫైడ్ అసోసియేట్‌తో పాటు ఇతర వృత్తిపరమైన అర్హతలు కూడా కలిగి ఉన్నారు. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మూడేండ్ల పదవీకాలం కూడా 2021 డిసెంబర్ నెలలో ముగియనున్నది.

యాదాద్రి: రాష్ట్ర దేవాలయ ఉద్యోగులకు పీఆర్సీ అమలు..

యాదాద్రి, ఆగష్టు 26:: రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఆర్సీ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రాష్ట్ర ప్రధాన దేవాలయాల జేఏసీ చైర్మన్ గజవెల్లి రమేశ్‌బాబు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఎండోమెంట్స్ జాయింట్ సెక్రటరీ టీ. శేఖర్ చేతులమీదుగా పీఆర్సీ పెంపు ఉత్తర్వులను అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలలో అమలు కానీ పీఆర్సీని ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయడం ఆనందంగా ఉందన్నారు. దేవాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు పీఆర్సీ-2020 అమలు చేయాలని విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి అమలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు పీఆర్సీ అమలుకు కృషి చేసిన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.

చరిత్రలో నేటినిజం

కం॥ అందపు చందమున గని
మందుట పల్కించి నాదు వేల శుభంబుల్
అందరి కనులకు స్వాప్నిక
సుందరగా తెను పించు సుమలత పైనన్!!

(ఆగష్టు 27 నటి సుమలత జననం..)

-రాధశ్రీ
సెల్: 9494481210

సాహితీ సోపతి
కరీంనగర్, తెలంగాణ

ప్రముఖ కవి డా॥ దామెర రాములు
రెండు పుస్తకాల
వర్చువల్ ఆవిష్కరణ ఉత్సవం
ఆగస్టు 29, 2021 ఆదివారం ఉ. 10 గం.లకు
అధ్యక్షత :
అన్నవరం దేవేందర్, ప్రముఖ కవి, రచయిత

గమ్యం తెలిసిన తొవ్వ (కవిత్వం)
ముఖ్యాతిథి :
డా॥ అప్పాల చక్రధారి
ప్రముఖ కవి
పుస్తక ఆవిష్కర్త :
గాజోజు నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రచయితల వేదిక
సమీక్షకులు :
కూకట్ల తిరుపతి
ప్రముఖ కవి

వైబ్రెంట్ వాయిసెస్ (ఆంగ్ల అనువాద కవిత్వం)
ముఖ్యాతిథి :
మంథెన దామోదరాచారి
ప్రముఖ ఆంగ్ల కవి, అనువాదకులు
పుస్తక ఆవిష్కర్త :
ప్రొ॥ ఎస్. లక్ష్మణమూర్తి
రిటైర్డ్ హెచ్.ఓ.డి. (ఇంగ్లీష్) కాకతీయ యూనివర్సిటీ
సమీక్షకులు :
జి. పరశురామారావు
ప్రముఖ ఆంగ్ల కవి

అహ్వానం :
పత్తి శివప్రసాద్
కవి పరిచయం :
తుమ్మల దేవరావ్
సమన్వయకర్తలు :
నేరెళ్ళ హన్మంతు, ఎల్గటి తిరుపతిరెడ్డి
వందన సమర్పణ :
అంబటి నారాయణ

Zoom meeting ID : 363 900 4353 (Password is Not Needed)
Youtube Live : sahithi sopathi youtube channel

కొత్త డ్రోన్ నియమాలు భారతదేశానికి ఈ రంగంలో ఒక ప్రతిష్టాత్మకమైన ఘడియ ను తీసుకు వస్తాయి: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 26:కొత్త డ్రోన్ నియమాలు భారతదేశం లో ఈ రంగానికి ఒక ప్రతిష్టాత్మకమైన ఘడియ ను తీసుకు వస్తాయి అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. కొత్త డ్రోన్ నియమావళి ఈ రంగం లో కృషి చేస్తున్న మన యువత కు, స్టార్ట్- అప్స్ కు ఎంతగానో సహాయకారి కాగలదు అని కూడా ఆయన అన్నారు.

"కొత్త డ్రోన్ నియమాలు భారతదేశం లో ఈ రంగాని కి ఒక ప్రతిష్టాత్మకమైన ఘడియ ను తీసుకు వస్తాయి. ఈ నియమాలు స్వీయ ధ్రువీకరణ పైన, విశ్వాసం పైన ఆధారపడి ఉన్నాయి. ఆమోదాలు, నియమ పాలన తాలూకు ఆవశ్యకతలతో పాటు ప్రవేశం సంబంధిత అడ్డంకుల ను కూడా చెప్పుకోదగిన స్థాయి లో తగ్గించడం జరిగింది.కొత్త డ్రోన్ నియమాలు ఈ రంగం లో కృషి చేస్తున్న మన యువతీ యువకుల కు, స్టార్ట్- అప్స్ కు ఎంతగానో సహాయకారి కాగలవు. ఇవి వ్యాపారానికి, నూతన ఆవిష్కరణల కు సరికొత్త అవకాశాల ను ప్రసాదిస్తాయి. ఇవి భారతదేశాన్ని ఒక డ్రోన్ హబ్ గా తీర్చిదిద్దడం కోసం నూతన ఆవిష్కరణ లు, సాంకేతిక విజ్ఞానం, ఇంజినీరింగ్ లలో భారతదేశానికి ఉన్న బలాల ను ఉపయోగించుకోవడం లో సాయపడుతాయి" అని ప్రధాన మంత్రి అనేక ట్వీట్ లలో పేర్కొన్నారు.

ఆహ్వానము
భరత రంగస్థలి అకాడెమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, హైదరాబాద్ నిర్వహణలో
"విశిష్ట కూచిపూడి నాట్య హేల"
ప్రదర్శనాంశాలు

"రామప్ప" స్మృతిగీత నర్తనం
కుమారి కోకా విజయలక్ష్మి
(రామప్ప దేవాలయానికి UNESCO గుర్తింపు వచ్చిన సందర్భంగా)

భామాకలాపం
కుమారి కోకా విజయలక్ష్మి
శ్రీ జి. రవి, డా॥ పేరిణి రవితేజ

కూచిపూడి నాట్యాంశాలు
కుమారి అమృత వర్షిణి,
కుమారి ధాత్రి,
కుమారి దీపికా స్ఫూర్తి

సభా కార్యక్రమం
ముఖ్య అతిథి
డా॥ కె.వి. రమణాచారి, IAS (రి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు
గౌరవ అతిథి
శ్రీ బి. వెంకటేశం, IAS
ప్రధానకార్యదర్శి, బి.సి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ ప్రభుత్వం
సభాధ్యక్షులు
డా॥ రామరాజు శ్రీనివాసరావు
ఛైర్మన్, రామరాజు ఫౌండేషన్, గుంటూరు.
సభా ప్రారంభం
శ్రీ లంక లక్ష్మీ నారాయణ
అధ్యక్షులు, యువ కళావాహిని
విశిష్ట అతిథులు
శ్రీ ఎస్. శ్రీనివాస రెడ్డి,
సి.ఎం.డి. ఎస్. ఎస్. ఆర్. ఎస్టేట్స్, హైదరాబాద్.
డా॥ సంగనభట్ల నరసయ్య
అధ్యక్షులు
భరత రంగస్థలి అకాడెమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్.
శ్రీ గుదిబండి వెంకట రెడ్డి
ఛైర్మన్
జి.వి.ఆర్. ఆరాధనా కల్చరల్ ఫౌండేషన్
తేది. 28-08-2021, శనివారం సాయంత్రం 6.00 గం॥లకు
శ్రీ త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లి, హైదరాబాద్.
- కుమారి కోకా విజయలక్ష్మి
వ్యవస్థాపక కార్యదర్శి

కోవిడ్-19 విపత్తులోనూ వ్యవసాయ ఉత్పత్తుల్లో ఎగుమతుల వృద్ధి

కరోనా మహాప్రళయ కల్లోలానికి ప్రపంచదేశాలల తీవ్రమైన ఆర్థిక ఒత్తిడికి గురికావడం, లాక్‌డౌన్లతో పారిశ్రామిక ఉత్పత్తులు, వృత్తి ఉద్యోగ ఉపాధుల్లో కోతలు చవిచూశాం. కోవిడ్-19 విపత్తులో కూడా వాతావరణం, రుతుపవనాలు అనుకూలించడంతో 2020-21 ఏడాదిలో భారతదేశ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు (ధాన్యం, మత్స్య ఉత్పత్తులు) పెరగడం, మిగులు స్థాయికి చేరడం హర్షదాయకం. నేడు ఇండియా నుంచి 7.5 శాతం ఉత్పత్తులు మాత్రమే ఎగుమతి అవుతున్నాయని, కనీసం 30 శాతం వరకు పెంచగలిగితే రైతులకు మంచి ధర లభించే అవకాశం ఉంటుందని నిపుణులు తెలుపుతున్నారు. 2020-21లో దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు గత ఏడాది(2019-20)తో పోల్చితే 41.8 బిలియన్ డాలర్ల ఎగుమతులతో 17.5 శాతం వృద్ధిని నమోదు చేయడం చూస్తున్నాం. గత 3 ఏండ్ల విలరాల్లో 2017-18లో 38.43 బిలియన్ డాలర్లు, 2018-19 38.74 బిలియన్ డాలర్లు, 2019-20లో 35.16 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయని గణాంకాలు వివరిస్తున్నాయి. కరోనా అకాలంలో కూడా అగ్రీ-ఎక్స్‌పోర్ట్స్ రంగం ఉత్తమ ఫలితాలను సాధించడం సంతోషదాయకం. వ్యవసాయాధార సంస్థలైన ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, సముద్ర ఆహార రంగం, కాఫీ బోర్డ్, రబ్బర్ బోర్డ్, సుగంధ ద్రవ్యాల బోర్డ్ లాంటివి ఎగుమతులు పెరగడానికి కృషి చేశాయి.

అత్యుత్తమ 10 వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు :

2020-21లో అతి ముఖ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో బాసుమతి బియ్యం (46 లక్షల మెట్రిక్ టన్నులు ; 29,000 కోట్ల రూ?ల ఎగుమతులు, నాన్-బాసుమతి బియ్యం (130 లక్షల మెట్రిక్ టన్నులు ; 35,000 కోట్ల రూ?లు), బఫెల్లో మీట్ (10 లక్షల యంటి ; 23,000 కోట్ల రూ?లు), ప్రాసెస్డ్ ఫుడ్ (6389 కోట్ల రూ?లు), తాజా పండ్లు (5641 కోట్ల రూ?లు), వేరుశనగ పలుకులు (6 లక్షల యంటి), తాజా కూరగాయలు (23 లక్షల యంటి ; 5371 కోట్ల రూ?లు), ప్రాసెస్డ్ పండ్లు కూరగాయలు (5 లక్షల యంటి ; 5149 కోట్ల రూ?లు), ఇతర సిరీల్స్ (5116 కోట్ల రూ?లు) జాబితాలో చోటు చేసుకున్నాయి. వ్యవసాయ సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు 2019-20లో 23.23 బిలియన్ డాలర్లు ఉండగా, 2020-21లో 28.36 శాతం వృద్ధితో 29.81 బిలియన్ డాలర్లుగా నమోదు అయ్యింది. 2019లో తొలిసారి అత్యధిక వ్యవసాయ ఉత్పత్తులు నమోదు చేస్తున్న 10 అగ్ర దేశాల జాబితాలో భారత్‌కు చోటు దక్కింది.

అత్యధిక మార్కెట్ కలిగిన ప్రపంచ దేశాలు :

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు అమెరికా, చైనా, బంగ్లాదేశ్, యుఏఈ, వియత్నాం, సౌథీ అరేబియా, ఇండొనేషియ, నేపాల్, ఇరాన్, మలేషియ మరియు ఇరాక్ దేశాలలో అత్యంత ఆదరణ కనిపిస్తున్నది. ఆస్ట్రేలియాకు దానిమ్మ పండ్లు, అర్జంటీనాకు మామిడి పండ్లు / బాసుమతి బియ్యం, ఇరాక్‌కు కారెట్, ఉజ్జెకిస్థాన్‌కు మామిడి పండ్లు / గోధుమ పిండి / బనాన / సోయాబీన్, భూటాన్‌కు టమాటో / ఓక్రా / ఉల్లి గడ్డలు, సెర్బియాకు ద్రాక్ష పండ్లు, యుకెకు జామ / జాక్ ఫ్రూట్, ఎగుమతులకు గిరాకీ ఉంది. ప్రపంచ వ్యవసాయ ఎగుమతుల్లో ఈయు 16.1 శాతం, యుయస్ 13.8 శాతం, బ్రెజిల్ 7.8 శాతం, చైనా 5.4 శాతం, మెక్సికో 3.4 శాతం ఉండగా భారత్ 3.1 శాతంతో అగ్రభాగాన నిలుస్తున్నాయి. ప్రపంచ దేశాల బియ్యం ఎగుమతుల్లో 33 శాతంతో భారత్ ప్రథమ స్థానంలో, పత్తి ఎగుమతుల్లో 7.6 శాతంతో 3వ స్థానంలో నిలుస్తున్నది. బియ్యం, సముద్ర ఉత్పత్తులు, చెక్కర, సుగంధద్రవ్యాల ఎగుమతుల్లో భారత్ ముందుండటం చూస్తున్నాం. 1990 తరువాత హార్టికల్చర్, డైరీ, పౌల్ట్రీ, ఫిషరీస్ రంగాల్లో ఇండియా ముందడుగు వేస్తున్నది.

భారత ప్రభుత్వం 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి' పథకం ద్వారా ఎగుమతులను ప్రోత్సహించే దిశగా వ్యవసాయ ఉత్పత్తులను నిర్దేశించి దిగుబడులను పెంచే కృషి జరుగుతోంది. వారణాసీ నుంచి మామిడి పండ్లు, యుపి చందౌలీ నుంచి బ్లాక్ రైస్ ఉత్పత్తిని చేస్తున్నాం. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాల్లో సమస్యలను ఎదుర్కొంటున్నందున ఈయు, జపాన్, యుయస్ లాంటి దేశాలకు ఎగుమతులు తగ్గడం చూస్తున్నాం. భారతదేశంలోకి మిగులు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెరగడానికి మౌళిక వసతులు, ప్రభుత్వ వ్యవస్థల చేయూత, ప్యాకేజింగ్, రవాణ వసతులు / ఖర్చులు లాంటి అంశాల్లో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. వ్యవసాయం చివరి వృత్తిగా భావిస్తున్న భారతావనికి వెన్నెముకగా రైతు నిలవడం, దేశాన్ని అన్నపూర్ణగా మార్చడం, దేశ ఆర్థికవృద్ధిలో వ్యవసాయ రంగం సింహనాదం తీసుకోవడం అనాదిగా జరుగుతూనే ఉంది. కర్షకుడిని కడుపులో పెట్టుకొని చూసుకుంటే, మన కడుపులోకి రెండు ముద్దల అన్నం దిగుతుందని మరువరాదు. భారత రైతును రాజును చేద్దాం, మన దేశ సౌభాగ్యాన్ని మనమే రచించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మోసానికి సంబంధించి మరో ఇద్దరిని అరెస్ట్ చేసిన డిజిజిఐ గురుగ్రామ్ యూనిట్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) గురుగ్రామ్ జోనల్ యూనిట్ (జిజెడ్యు), హర్యానా ఒక కేసును ఛేదించింది, ఇందులో మొత్తం రూ.176 కోట్ల నకిలీ ఐటీసీని మెస్సర్స్ రెడమ్నీ వరల్డ్ ప్రొప్రయిటర్ సంజయ్ గోయల్, ఉనికిలో లేని ఎనిమిది సంస్థల డిఫెక్టో కంట్రోలర్ దీపక్ శర్మ మోసపూరితంగా పాస్ చేశారు. దీని ప్రకారం సంజయ్ గోయల్, దీపక్ శర్మ ఇప్పటికే ఈ కార్యాలయం అరెస్టు చేసింది. మరో ఇద్దరు కీలక వ్యక్తుల తదుపరి దర్యాప్తులో మనీష్ మోడీ, గౌరవ్ అగర్వాల్ కూడా బయటపడ్డాడు.

తదుపరి విచారణ ద్వారా వెల్లడైన వివరాల ఆధారంగా, ఈ కార్యాలయం వస్తువులు లేదా సేవల అసలు సరఫరా లేకుండా నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి) ని మోసపూరితంగా పాస్ చేయడానికి నకిలీ సంస్థ గూడుపుఠాణీ చేశారన్న ఆరోపణలపై న్యూఢిల్లీలోని పితమ్ పురా నివాసి చార్టర్డ్ అకౌంటెంట్ మనీష్ మోడీని అరెస్టు చేసింది. నకిలీ సంస్థలు నివారణ ఎంటర్‌ప్రైజెస్, పంచవతి ఎంటర్‌ప్రైజెస్ ద్వారా మనీష్ మోడీ మోసపూరితంగా రూ. 36 కోట్లు మేర నకిలీ ఐటిసిని పాస్ చేసినట్టు బయటపడింది. ఇంకా అతను ఇలాంటి నేరారోపణ సాక్ష్యాలను కలిగి ఉన్నట్లు కనుగొన్నారు. తదుపరి దర్యాప్తు జరుగుతోంది.

ఇంకా గౌరవ్ అగర్వాల్ అనే వ్యక్తి అగర్వాల్ ఉ కంపెనీ (ఐటీసీ అధీకృత డీలర్) పార్టనర్ గా మోసపూరిత ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ గూడుపుఠాణి పాల్పడినట్టు బయటపడింది. అతను మోసపూరితంగా రూ .15 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి) ని జారీ చేశాడు (జిఎస్‌టి మరియు సెస్‌తో సహా), ఈ విధమైన ఆరోపణలపై ఈ కార్యాలయం అరెస్టు చేసింది. దీని ప్రకారం, మనీష్ మోడీ, గౌరవ్ అగర్వాల్‌ను 23.08.2021 న అరెస్టు చేశారు. ఆయనను 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి ఢిల్లీ డ్యూటీ ఎంఎం ఆదేశించారు. వరుసగా రూ .36 కోట్లు మరియు 15 కోట్లకు పైగా నకిలీ ఐటిసి, ఇద్దరు వ్యక్తులు మోసపూరితంగా అందజేశారు. ఈ విషయంలో తదుపరి దర్యాప్తు పురోగతిలో ఉంది.

పున: ప్రారంభానికి గిరిజన గురుకుల, ఆశ్రమ పాఠశాలలను సన్నద్ధం చేయాలి

హైదరాబాద్ , ఆగష్టు 26: సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పాఠశాలలు ప్రత్యక్ష పద్ధతిలో పున: ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను సన్నద్ధం చేయాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ ? శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యాసంస్థల పున: ప్రారంభంపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి బుధవారం నగరంలోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

కోవిడ్ వల్ల పాఠశాలలు మూత పడడంతో చాలా మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడ్డారన్నారు. విద్యా సంస్థలు పున: ప్రారంభం కావడంతో విద్యార్థులందరినీ చేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని చెప్పారు. గిరిదర్శిని కార్యక్రమంలో భాగంగా గిరిజన తండాలు, గూడాలలో ఉండే గిరిజనుల ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల నమోదు చేపట్టాలన్నారు. ఏ ఒక్కరు పాఠశాలలో చేరకుండా ఉండొద్దు అని చెప్పారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి సెప్టెంబర్ లో పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలన్నారు.

15 రోజుల పాటు జరిగే గిరిదర్శిని కార్యక్రమంలో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, విద్యార్థుల భవిష్యత్ కోసం అంకితభావంతో కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న అంగన్ వాడీ ఉద్యోగుల సేవలను ఇందుకోసం వినియోగించుకోవాలని, గ్రామాల్లోని ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా అంగన్వాడీలతో సమన్వయం చేసుకోవాలన్నారు.

కోవిడ్ వల్ల మూతపడ్డ విద్యా సంస్థలలో ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి కనీస వసతులు కల్పించి, కావల్సిన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లకు 20 వేల రూపాయల చొప్పున విడుదల చేయాలన్నారు. ఆహార పదార్థాలకు, కాస్మొటిక్స్ కొరత లేకుండా గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్(జీసీసీ) ద్వారా సమన్వయం చేయాలన్నారు.

విద్యా సంస్థల్లో చేరిన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, అత్యవసర సేవల కోసం 24 గంటల పాటు నడిచే విధంగా హెల్త్ కమాండ్ సెంటర్ ను నిర్వహించాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు, సిబ్బందికి కోవిడ్ నిబంధనలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. శానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు కోవిడ్ నిబంధనలు పాటించేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు కావల్సిన పాఠ్యపుస్తకాలన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్, ప్రత్యేక కార్యదర్శి దివ్య దేవరాజన్, గిరిజన గురుకులాల కార్యదర్శి రోనాల్డ్ రాస్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సర్వేశ్వర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, విజయలక్ష్మి, లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో భారీ వర్షం.. హంగర్గ వాగులో చిక్కున్న రైతులు

కామారెడ్డి, ఆగష్టు 26:: కామారెడ్డి జిల్లా జుక్కల్‌లో పెను ప్రమాదం తప్పింది. గురువారం తెల్లవారుజామున జుక్కల్ మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షంతో హంగర్గ వాగులో ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. దీంతో పొలం పనులకు వెళ్లిన తొమ్మిది మంది రైతులు వరదలో చిక్కుకున్నారు. గుర్తించిన స్థానికులు వారిని తాడు సహాయంతో ఒడ్డుకు చేర్చారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

'వరల్డ్ 2021 అండర్ 20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్' పతకాలు సాధించిన భారతదేశ అథ్లెట్లతో సంభాషించిన క్రీడల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:'వరల్డ్ 2021 అండర్ 20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్' లో పాల్గొన్న అథ్లెట్లు. పతకాలు సాధించిన భారతదేశ అథ్లెట్లను కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ఈ రోజు న్యూఢిల్లీలో కలిసి వారితో మాట్లాడారు. కెన్యాలోని నైరోబిలోని మెయి ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సెంటర్‌లో 2021 ఆగస్టు 18 నుంచి 22 వరకు ఈ పోటీలు జరిగాయి. ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ అని పిలువబడే ఈ పోటీలలోదేశ క్రీడాకారులు రెండు రజతాలతో సహా మూడు పతకాలు సాధించారు. సమావేశంలో లాంగ్ జంప్ కోచ్ రాబర్ట్ బాబీ జార్జ్, అంజు బాబీ జార్జ్, కమల్ అలీ ఖాన్, సాయ్ డైరెక్టర్ జనరల్ కూడా పాల్గొన్నారు.

పోటీల్లో పతకాలను సాధించిన క్రీడాకారులను అభినందించిన శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ పోటీలలో క్రీడాకారులు తమ ప్రతిభతో దేశం గర్వపడేలా చేశారని అన్నారు. " ఇది మనం అందరం గర్వపడాల్సిన క్షణం " అని మంత్రి వ్యాఖ్యానించారు. ఆసియన్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్, ఒలింపిక్ గేమ్స్ వంటి అంతర్జాతీయ పోటీలలో భవిష్యత్తులో యువ అథ్లెట్లు రాణిస్తారన్న విశ్వాసాన్ని శ్రీ అనురాగ్ ఠాకూర్ వ్యక్తం చేశారు, ' మాకు మీలో భవిష్యత్తు కనిపిస్తోంది' అని మంత్రి అన్నారు.

కోవిడ్ -19 మహమ్మారి సృష్టించిన పరిస్థితుల మధ్య ప్రతిభ కనబరిచిన అథ్లెట్లు,వారిని ప్రోత్సహించిన క్రీడా సమాఖ్యలు, క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్‌లు , పతకాలు సాధించిన క్రీడాకారులను మంత్రి ప్రశంసించారు. "కోవిడ్ -19 నేపథ్యంలో మీరు చూపిన ప్రతిభ ప్రశంసనీయం. క్లిష్ట సమయంలో మీరు ప్రతిభ కనబరిచారు " అని మంత్రి అన్నారు. విశాల దృక్పథంతో ఆలోచిస్తూ అథ్లెట్లు భవిష్యత్తు కోసం ప్రణాళికలను సిద్ధం చేసుకుంటూ తదుపరి స్థాయి పోటీకి సిద్ధం కావాలని ఆయన సూచించారు.

దేశంలో ప్రస్తుతం వివిధ క్రీడా విభాగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న మంత్రి యువ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచేలా చూడడానికి అథ్లెట్లకు అన్ని సౌకర్యాలు మరియు ఉత్తమ శిక్షణను ప్రభుత్వం అందిస్తుందని మంత్రి అన్నారు. టార్గెట్ ఒలింపిక్స్ తో పాటు గుర్తించిన క్రీడాకారులకు శిక్షణా కార్యక్రమాలను దీనిలో భాగంగా ఇప్పటికే అమలు చేస్తున్నామని అన్నారు. యువ క్రీడాకారులకు కోచింగ్ ఇవ్వడానికి ముందుకు వచ్చిన మాజీ అథ్లెట్లను అభినందించిన మంత్రి మరింత మంది ముందుకు రావాలని కోరారు. నూతన ఆలోచనను ప్రభుత్వం స్వాగతిస్తుందని అన్న మంత్రి క్రీడా రంగ అభివృద్ధికి సూచనలను ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ కలసి పని చేసినప్పుడు క్రీడారంగం మరింత పుంజుకుంటుందని దేశంలో క్రీడా సంస్కృతి ఏర్పడుతుందని మంత్రి అన్నారు.

10000 మీటర్ల రేన్ వాక్‌లో రజతం సాధించిన అమిత్ ఖత్రి : ప్రపంచ అథ్లెటిక్స్ అండర్ 20 ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 10000 మీటర్ల రేస్ వాక్‌లో అమిత్ ఖత్రి శ్వాస సమస్యలను అధిగమించి రజత పతకాన్ని సాధించాడు. పోటీలోతొలుత నుంచి ముందు ఉన్న అమిత్ ఖత్రి 9000 మీటర్ల వరకు ఆధిక్యంలో నిలిచాడు. 42: 17.94 సమయంలో లక్ష్యాన్ని చేరిన అమిత్ ఖత్రి కెన్యాకు చెందిన హెరిస్టోన్ వాన్యోని (41: 10.84) తరువాత రెండవ స్థానంలో నిలిచాడు. నీరు తాగడానికి ఆయన ఎక్కువ సార్లు రిఫ్రెష్‌మెంట్ టేబుల్‌కి వెళ్ళాడు. ప్రత్యేకించి ముగింపుకు వెళ్లడానికి కేవలం ఒకటిన్నర ల్యాప్‌లో ఎక్కువ తీసుకోవడంతో బంగారు పతకాన్ని కొద్దిలో కోల్పోవలసి వచ్చింది.

లాంగ్ జంప్‌లో శైలీ సింగ్ కు రజతం: మహిళల లాంగ్ జంప్ ఫైనల్‌లో షైలీ సింగ్ తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రతిభను కనబరచి 6.59 మీటర్లతో రజత పతకం సాధించింది. జాతీయ అండర్ 20 రికార్డ్ హోల్డర్ అయిన షైలీ సింగ్ ఆటోమేటిక్ క్వాలిఫికేషన్ పొందిన ముగ్గురు మహిళల లాంగ్ జంపర్‌లో ఒకరు. ఫైనల్ లో 6.35 మీటర్లు లాంగ్ జంప్ తో ఫైనల్ లో ప్రవేశించిన శైలీ సింగ్ తన మూడో ప్రయత్నంలో 6.40 మీటర్లు సాధించింది.

మిశ్రమ 4ఓ400 మీటర్ల రిలేస్‌లో బరత్ శ్రీధర్, ప్రియా మోహన్, సమ్మీ, కపిల్, అబ్దుల్ రజాక్ బృందానికి కాంస్య పతకం: నైరోబిలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ అండర్ 20 ఛాంపియన్‌షిప్ ప్రారంభ రోజున భారత 4ఓ400 మీటర్ల మిశ్రమ రిలే జట్టు కాంస్య పతకాన్ని సాధించింది. బరత్ శ్రీధర్, ప్రియా మోహన్, సమ్మీ మరియు కపిల్ 3: 20.60 సమయంలో గమ్యం చేరారు. నైజీరియా(3: 19.70) మరియు పోలాండ్ (3: 19.80) కంటే వెనుకబడ్డారు. క్వార్టర్ మైలు ఈవెంట్‌లో భారత ప్రతిభను చూసారు. నైరోబిలో జరిగిన 2018 అండర్ 20 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో హిమా దాస్ మహిళల 400 మీటర్ల పరుగులో బంగారు పతకం సాధించింది.

ఇండియన్ క్వార్టెట్ - అబ్దుల్ రజాక్ రషీద్ లీడ్ లెగ్ ఉదయం హీట్స్‌లో 3: 23.36 సాధించారు. ప్రియా మరియు సమ్మీ తమ మహిళల 400 మీటర్ల హీట్లలో పాల్గొన్నారు. 46.42 సెకన్లలో దూరాన్ని పూర్తి చేసిన వీరు భరత , కపిల్ ప్రయత్నాలు వృధా కాకుండా చూసారు.

ఫెడరేషన్ కప్ జూనియర్ ఛాంపియన్‌షిప్ విజేత అయిన భరత లీడ్-ఆఫ్ లెగ్ కోసం 47.12 సమయాన్ని పూర్తి చేసి ప్రియాకు బాటన్ ను అందజేశారు. దక్షిణాఫ్రికా రెండవ స్థానంలో ఉంది. ప్రియా తన పూర్తి సామర్థ్యంతో 52.77 సమయంలో గమ్యం చేరింది. ఇది సెకండ్ లెగ్ లో పాల్గొన్న వారిలో ఇది మూడవ ఉత్తమమైనది. పతక వేటలో భారతదేశాన్ని నిలబెట్టిన సమ్మీ 54.29 లో లెగ్‌ని పూర్తి చేసింది.

యాంకర్ లెగ్‌పై కపిల్ శ్రమించాడు. ఫైనల్‌లో అత్యంత వేగంగా పరిగెత్తినప్పటికీ పోలాండ్ మరియు నైజీరియాతో అంతరాన్ని అధిగమించలేకపోయాడు. తన ముగ్గురు సహచరుల సహకారంతో 46.42 సెకన్లలో తన ల్యాప్‌ని ముగించాడు.

ఆజాదీకా అమృత్ మహోత్సవ్: రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రీడమ్ వాక్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో ఈరోజు నగరంలోని నెక్లేస్ రోడ్డులో 'ఫ్రీడమ్ వాక్' ని నిర్వహించింది. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన నెహ్రూ యువకేంద్రం (ఎన్ వై కే), జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) స్వచ్ఛంద సభ్యులు ఈ ఫ్రీడమ్ వాక్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్(దక్షిణ ప్రాంత) శ్రీ ఎస్ వెంకటేశ్వర్, పిఐబి, ఆర్వోబీ డైరెక్టర్ శ్రీమతి శృతి పాటిల్, ఆర్వోబీ డిప్యూటీ డైరెక్టర్ డా.మానస్ కృష్ణకాంత్ తో కలిసి ఎన్ఎస్ఎస్, ఎన్.వై.కే సమన్వయకర్తల సమక్షంలో త్రివర్ణ బెలూన్ లను గాల్లోకి విడుదలచేసి ఈ ఫ్రీడమ్ వాక్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆజాది కా అమృత్ మహోత్సవం ప్రాముఖ్యతను పౌరులకు తెలియజేయడమే ఈ ఫ్రీడమ్ వాక్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ నెల 23 నుండి 29 వరకు నిర్వహిస్తున్న సందర్శనీయ వారోత్సవాలను (ఐకానిక్ వీక్) పురస్కరించుకొని సమచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన మీడియా విభాగాలైన పిఐబి, ఆర్ వోబీ, పబ్లికేషన్ డివిజన్, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాంతీయ స్వాతంత్ర్య సమరయోధుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన తెలియజేశారు.

ఆర్వోబీ, పీఐబీ డైరెక్టర్ శ్రీమతి శృతి పాటిల్ మాట్లాడుతూ యువతలో మన దేశం పట్ల గర్వించదగ్గ అనుభూతిని కలిగించడం, వారిని దేశ సేవలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఎన్.వై.కే, ఎన్.ఎస్.ఎస్ స్వచ్ఛంద సంస్థల సభ్యులు, పౌరులు, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ వాక్ లో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులు ఉటంకించిన మాటలు రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకొని ఈ ఫ్రీడమ్ వాక్ లో పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా ఉద్యమం రెండవ వార్షికోత్సవం సందర్భంగా 2021 ఆగస్టు 29 న ఫిట్ ఇండియా మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించనున్న క్రీడా మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, ఆగష్టు 26:ఫిట్ ఇండియా ఉద్యమం రెండవ వార్షికోత్సవం మరియు ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా29 ఆగస్టు 2021 న యువజన వ్యవహారాలు క్రీడల శాఖల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ఫిట్ ఇండియా మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ఆవిష్కరణ ఢిల్లీలోని ప్రముఖ మేజర్‌లో జరుగుతుంది. యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సహాయ మంత్రి,శ్రీ నిసిత్ ప్రామాణిక్ కూడా కార్యక్రమంలోపాల్గొంటారు.

వర్చువల్ విధానంలో భారత హాకీ జట్టు కెప్టెన్ మన్ ప్రీత్ సింగ్, రెజ్లర్ సంగ్రామ్ సింగ్, అయాజ్ మెమన్, పాఠశాల విద్యార్థి కెప్టెన్ అనీ దివ్య, ఒక గృహిణి కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన తర్వాత ఫిట్ ఇండియా యాప్‌ను ఏవిధంగా ఉపయోగించాలన్న అంశాన్ని ప్రదర్శిస్తారు. ఫిట్ ఇండియా యాప్ ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంటుంది. ప్రాథమిక స్మార్ట్‌ఫోన్‌లలో కూడా పనిచేసేలా ఈ యాప్ ను ను అభివృద్ధి చేశారు. ప్రారంభ వేడుకను ఫిట్ ఇండియా ఫేస్‌బుక్ పేజీలో లైవ్‌లో చూడవచ్చు. ఆగస్టు 29 నుంచి గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆపిల్ యాప్ స్టోర్ ద్వారా యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని 29 ఆగస్టు 2019 న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. భారతదేశాన్ని శారీరకంగా, ఆరోగ్య పరంగా దృఢంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. గత రెండు సంవత్సరాలుగా ఫిట్ ఇండియా అనేక కార్యక్రమాలను నిర్వహించింది. ఫిట్ ఇండియా స్కూల్ వీక్, ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్, ఫిట్ ఇండియా సైక్లోథాన్ లాంటి కార్యక్రమాల్లో అనేక లక్షల మంది ప్రజలు పాల్గొన్నారు. 'ఆజాది కా అమృత్ మహోత్సవ్' ఉత్సవాల్లో భాగంగా ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 2.0 ని ఫిట్ ఇండియా నిర్వహిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం'ఆజాది కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది.

కొత్త డ్రోన్ నియమాలు భారతదేశానికి ఈ రంగంలో ఒక ప్రతిష్టాత్మకమైన ఘడియను తీసుకు వస్తాయి: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 26:కొత్త డ్రోన్ నియమాలు భారతదేశం లో ఈ రంగానికి ఒక ప్రతిష్టాత్మకమైన ఘడియ ను తీసుకు వస్తాయి అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. కొత్త డ్రోన్ నియమావళి ఈ రంగం లో కృషి చేస్తున్న మన యువత కు, స్టార్ట్- అప్స్ కు ఎంతగానో సహాయకారి కాగలదు అని కూడా ఆయన అన్నారు.

"కొత్త డ్రోన్ నియమాలు భారతదేశం లో ఈ రంగాని కి ఒక ప్రతిష్టాత్మకమైన ఘడియ ను తీసుకు వస్తాయి. ఈ నియమాలు స్వీయ ధ్రువీకరణ పైన, విశ్వాసం పైన ఆధారపడి ఉన్నాయి. ఆమోదాలు, నియమ పాలన తాలూకు ఆవశ్యకతలతో పాటు ప్రవేశం సంబంధిత అడ

గెల్లు శ్రీనును గెలుపు శ్రీనుగా మారుద్దాం: మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ , ఆగష్టు 26:హుజూరాబాద్ టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా మంత్రి హరీష్‌రావు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో గెల్లు శ్రీనును.. గెలుపు శ్రీనుగా మార్చి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. వీణవంకలో 2-3 రోజుల్లో 24/7 పనిచేసేలా ఆస్పత్రి, పోస్టుమార్టం కేంద్రం మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. బీజేపీ నేతలు జితేందర్ రెడ్డి, వివేక్, సంజయ్ ఇక్కడి వాళ్లా? అసహనంతో ఈటెల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని హరీష్‌రావు మండిపడ్డారు.

బీజేపీ ప్రభుత్వంలో అచ్చేదిన్ కాదు.. సచ్చేదిన్ వచ్చిందని హరీష్‌రావు ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం తప్ప కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ అమ్మకానికి.. టీఆర్ఎస్ నమ్మకానికి ఈ ఎన్నిక మరో రూపమని తెలిపారు. చావు నోట్లో తలపెట్టి ఢిల్లీని కదిలించి తెలంగాణ తెచ్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని.. 24 గంటల కరెంటు ఇస్తామంటే కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని.. కాళేశ్వరం పూర్తవుతుందా అన్నారు.. రైతులు వద్దనే రీతిలో నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని హరీష్ పేర్కొన్నారు.

హుజూరాబాద్‌లో ఈటల ఓటమి ఖాయం: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

హైదరాబాద్ , ఆగష్టు 26:హుజూరాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ గెలుపు లాంఛనమేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఉప ఎన్నికతో ఈటల పతనం ఖాయమన్నారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఉద్యమ నేపథ్యం గుర్తించి ఆయనకు హుజూరాబాద్ నుంచి పోటీ చేసేందుకు సీఎం అవకాశం కల్పించారు. దళితబంధు పథకం చారిత్రాత్మక నిర్ణయమని, దళితుల ఆర్థిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే దళిత బంధు పథకానికి ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల నిధులు విడుదల చేసిందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. గురువారం కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి.. టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే టీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేసీఆర్‌కే ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు.

అంబేద్కర్ భవన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్,ఆగష్టు 26:: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ అభివృద్ధి పనులను గురువారం న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులకు గతంలో రూ.2 కోట్లు నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు.

కాగా, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి అదనంగా రూ. కోటి 50 లక్షల నిధులు మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. 3,4 నెలల్లోనే భవనం పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణలోనే అతి పెద్ద అంబేద్కర్ భవన్ మన నిర్మల్ లోనే రాబోతుందని మంత్రి తెలిపారు.

వ్యాక్సినేషన్‌ను వేగవంతం చేశాం : మేయర్ విజయలక్ష్మి

హైదరాబాద్ , ఆగష్టు 26:జీహెచ్ఎంసీ పరిధిలో అందరికి టీకాలే లక్ష్యంగా ఏర్పాటు చేసిన స్పెషల్ కొవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను వేగవంతం చేశామని గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. వంద శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేసుకున్న అంబర్‌పేట డివిజన్ అనంతరాంరెడ్డి కాలనీలో ఆమె గురువారం కార్పొరేటర్లు ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావతివెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి, డీపీరెడ్డి తదితరులతో కలసి పర్యటించారు.

టీకాలు తీసుకున్న పలువురికి సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకొని వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూములు కాపాడాలంటూ డిప్యూటీ తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వక్ఫ్ బోర్డ్ ఇన్ స్పెక్టర్

వేములవాడ ఆగష్టు 26 (నేటి నిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ 41,42,43 సర్వే లో గల వక్ఫ్ భూములను వక్ఫ్ భూములు కాపాడాలని డిప్యూటీ తహసీల్దార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్ రావు ను గురువారం కరీంనగర్ వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్ పాషా కలిసి కోరారు . భూములను రెవెన్యూ రికార్డ అధికారులు వెంటనే స్పందించి భూములను పరిశీలించి విచారణ జరిపిన అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు వక్ఫ్ భూములను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఇన్స్పెక్టర్ సర్వేలోని 41 42 43 వక్ఫ్ భూములను సర్వే చేయించి హద్దులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు .ఆయన వెంట పలువురు ముస్లిం సోదరులు ఉన్నారు .

స్కూళ్లలో పాగా వేసిన వైరస్.. విద్యార్థులపై కరోనా పంజా!

అమరావతి, ఆగష్టు 26:ఆంధ్రప్రదేశ్‌లో స్కూళ్లు పునఃప్రారంభమయ్యాక విద్యార్థులు, ఉపాధ్యాయులు కరోనా బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. స్కూళ్లు తెరిచి పది రోజులు కూడా గడవక ముందే.. పదుల సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వైరస్ బారిన పడ్డారు. పాఠశాలలు పునఃప్రారంభమైన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 మంది విద్యార్థులు, 31 మంది ఉపాధ్యాయులు కోవిడ్ పాజిటివ్ వచ్చింది.

అక్టోబరులో థర్డ్ వేవ్ ముప్పు పొంచి ఉందని, చిన్నపిల్లలపై దీని ప్రభావం అధికంగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్న తరుణంలో పాఠశాలల్లో కరోనా కేసుల విజృంభణ తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులను కలవరపెడుతోంది. తాజాగా ప్రకాశం జిల్లాలో 14 మంది విద్యార్థులు, 5 ఉపాధ్యాయులకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. ఒంగోలు పట్టణంలో డీఆర్?ఆర్?ఎం ఉన్నత పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు, ఐదుగురు విద్యార్థులకు వైరస్ నిర్ధరణ అయింది. పీపీఆర్ బాలికల పాఠశాలలో నలుగురు విద్యార్థులు, రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో మరో విద్యార్థికి కరోనా సోకింది. ఉలపపాడు మండలం వీరేపల్లి పాఠశాలలో నలుగురు విద్యార్థులకు, దర్శి మండలం నిమ్మరెడ్డిపాలెంలో ఓ ఉపాధ్యాయరాలికి కరోనా పాజిటివ్?గా తేలింది.

రాష్ట్రంలో కరోనా ఉధృతి తగ్గడంతో ఈనెల 16 నుంచి పాఠశాలలను పునఃప్రారంభించారు. అయితే, పాఠశాలల్లో కరోనా కేసులు క్రమంగా పెరగడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. నాలుగు రోజుల క్రితం కృష్ణా జిల్లా పెద్దపాలపర్రు పాఠశాలలో 13 మంది విద్యార్థులు కరోనా బారిన పడ్డారు. బుధవారం విజయనగరం జిల్లాలో మరో 17 మంది విద్యార్థులకు కరోనా సోకింది. నెల్లూరు జిల్లాలో 17 మంది ఉపాధ్యాయులు, 10 మంది విద్యార్థులకు పాజిటివ్ నిర్ధారణ అయింది. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలను పాఠశాలలకు పంపేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు. పాఠశాలల్లో కరోనా కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతున్నా..విద్యార్థులు వైరస్ బారిన పడటం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యక్ష పాఠాలకు సిద్ధమవుతున్న తరగతి గదులు

హైదరాబాద్ , ఆగష్టు 26:సుదీర్ఘకాలం తరువాత పాఠశాలలు తెరుచుకుంటున్నాయి. కొవిడ్ పరిస్థితులు క్రమంగా సద్దుమణుగుతున్న నేపథ్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభించాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు పాఠశాలలు తరగతులకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు 1వ తేదీ నాటికి ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాయి. సనత్‌నగర్ అమీర్‌పేట్ పరిసరాల్లో అతిపెద్ద ప్రభుత్వ పాఠశాలగా పేరున్న అమీర్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదులను శుభ్రం చేసే పనులు చురుగ్గా జరుగుతున్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ ఈ మేరకు జీహెచ్ఎంసీతో పాటు ప్రైవేట్ సిబ్బందిని వినియోగిస్తూ 800 మంది విద్యార్థులు నిత్యం కదలాడే ఈ పాఠశాల ఆవరణను తీర్చిదిద్దే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇక్కడి ఆవరణలోని ప్రాథమిక పాఠశాలలో 10 మంది ఉపాధ్యాయులు 300 మంది విద్యార్థులు, ఉన్నత పాఠశాలలో 18 మంది ఉపాధ్యాయులతో కలిపి 500 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఇక ఈ పాఠశాలలో విద్యార్థులకు తాగు నీరందించే ట్యాంకులకు అవసరమైన మరమ్మతులు చేపడుతూ లోపలి భాగాలను శుభ్రం చేసే పనులను చేపడుతున్న ప్రైవేట్ సిబ్బందిని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. దాదాపు 30 తరగతి గదులున్న ఈ పాఠశాల ఆవరణలో ప్రతి టేబుల్, బెంచీలను శుభ్రం చేస్తున్నారు. సెప్టెంబర్ 1 న పాఠశాల తెరుచుకునే నాటికి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ తెలిపారు. విద్యార్థులు సామాజిక దూరం

అందరికి హెల్త్ ప్రొఫైల్ అదే సీఎం కేసీఆర్ లక్ష్యం

ములుగు, ఆగష్టు 26: : రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఆరోగ్య సూచిక తయారు చేయాలనే గొప్ప లక్ష్యంతో సీఎం కేసీఆర్ హెల్త్ ప్రొఫైల్ చేయడానికి ములుగు జిల్లాను ఎంపిక చేశారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల విద్య, వైద్య-ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..భవిష్యత్ లో ఏదైనా ప్రమాదం జరిగితే అప్పటికప్పుడు పరీక్షలు చేసి వైద్యం చేయడానికి ఆలస్యం జరగకుండా హెల్త్ కార్డ్ చూసిన వెంటనే వైద్యం చేసే విధంగా బాధిత వ్యక్తి సమగ్ర సమాచారం ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డ్‌లో పొందుపరుస్తారన్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సెప్టెంబర్ 1వ తేదీ నుంచి విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్నాయి. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభం కోసం తీసుకునే చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి పాఠశాలను ప్రారంభించాలి విద్యార్థులకు రెగ్యులర్‌గా ఇచ్చే అన్ని వసతులు అందించాలన్నారు.

వీటికి సంబంధించి ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీ మాలోత్ కవిత, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్లు ఆదర్శ సురభి, రిజ్వాన్ పాషా, ములుగు ఆర్డీఓ రమాదేవి, ఇతర అధికారులు, నేతలు పాల్గొన్నారు.

హోం మంత్రి మహమూద్ అలీని కలిసిన సైబరాబాద్ సీపీ

హైదరాబాద్ , ఆగష్టు 26: సైబరాబాద్ సీపీగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన స్టీఫెన్ రవీంద్ర రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి మొక్కను బహూకరించి ధన్యవాదాలు తెలిపారు. కాగా, ఇంతకు ముందు సైబరాబాద్ సీపీగా పనిచేసిన సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా బదిలీ అయ్యారు. వెస్ట్ జోన్ డీసీపీగా పనిచేసిన రవీంద్రను ప్రభుత్వం సైబరాబాద్ సీపీగా నియమించింది

ఇందిరాపార్క్ వద్ద బ్యానర్.. పెళ్లి కాని జంటలకు ప్రవేశం లేదు

హైదరాబాద్ , ఆగష్టు 26:హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ సమీపంలో ఉండే ఇందిరా పార్క్ నిత్యం సందర్శకులతో కళకళలాడుతూ ఉంటుంది. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పార్కు తెరిచి ఉంటుంది. అయితే ఇందిరా పార్క్ వద్ద తాజాగా కనిపించిన ఓ బ్యానర్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పెళ్లి కాని జంటలకు పార్కులో ప్రవేశం లేదు అని ఆ బ్యానర్లో పేర్కొన్నారు. ఇట్లు పార్క్ మేనేజ్ మెంట్ అని ఆ బ్యానర్లో స్పష్టం చేశారు.

అయితే సదరు బ్యానర్‌పై తీవ్ర కలకలం రేగింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ బ్యానరే దర్శనమిస్తోంది. దీనిపై స్పందించిన మీరా సంఘమిత్ర అనే సామాజికవేత్త జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మిని ట్యాగ్ చేస్తూ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. 'పార్కులో ప్రవేశానికి పెళ్లిని అర్హత ప్రమాణంగా నిర్దేశించడం ఏంటి? పబ్లిక్ పార్క్ అంటే అందరికీ ప్రవేశం ఉంటుంది. బ్యానర్‌లో పేర్కొన్న అంశం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్య' అని మీరా సంఘమిత్ర స్పష్టం చేశారు. ఈ బ్యానర్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం కావడంతో జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి ఇందిరా పార్క్ వద్ద ఆ బ్యానర్‌ను తొలగించారు.

అలర్ట్: ఏపీలో 2 కిలో మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం..

అమరావతి, ఆగష్టు 26:ఏపీలో సముద్ర తీర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సముద్రంలో చోటుచేసుకుంటున్న పలు మార్పుల వల్ల తీరంలో నీరు పలు చోట్ల వెనక్కి వెళుతోంది. అంతర్వేదిలో సముద్రం తీరంలో ఉండాల్సిన నీరు 2 కిలో మీటర్లు వెనక్కి వెళ్లడంతో స్థానికుల ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో గోదావరి నది కలిసే సంగమ ప్రదేశమే అంతర్వేది. సఖినేటిపల్లి మండలంలో ఉన్న అంతర్వేదిలో లక్ష్మీ నరసింహ స్వామి కొలువై ఉండటంతో స్వామి దర్శనానికి నిత్యం పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. కాగా.. గత కొద్ది రోజులుగా అంతర్వేది వద్ద సముద్రం ముందుకు చొచ్చుకొస్తోంది. కాగా ఇప్పుడు సముద్రం రెండు కీలోమీటర్లు వెనక్కి వెళ్లడంతో ఆందోళన మొదలైంది.

అంతర్వేదిలో నిన్న అలలు పోటెత్తి సాగరం ముందుకు చొచ్చుకుని రాగా.. కొద్దిసేపటి క్రితం ఉన్నట్టుండి రెండు కిలోమీటర్ల మేర వెనక్కి వెళ్లిపోయింది. అంతర్వేదిలో సముద్రం ముందుకు రావటం, ఉప్పాడలో సముద్రం వెనక్కు పోవటం, సముద్రం రంగు మారటం, సముద్రంలో భూకంపం రావటం ఇప్పుడు ఏపీలో సునామి భయానికి కారణంగా మారుతున్నాయి. సముద్రంలో చోటుచేసుకుంటున్న భూ ప్రకంపనలు సునామికి సంకేతమా అన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. కొన్ని చోట్ల ముందుకు, మరికొన్నిచోట్ల వెనక్కు.. అది కూడా కూతవేటు దూరంలోనే కిలోమీటర్ల మేర భిన్నమైన మార్పులు వస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు స్థానికులు. గతంలో అమావాస్య, పౌర్ణానికి ముందుకు వచ్చే సముద్రం ..గత నెల రోజులుగా 45 మీటర్ల మేర ముందుకు చొచ్చుకొచ్చింది.

డ్రామా ఆర్టిస్టులా రేవంత్: ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

హైదరాబాద్ , ఆగష్టు 26:పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఒక డ్రామా ఆర్టిస్టులా మారాడని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. మాటతీరు మార్చుకొమ్మని చెప్పినా మారడం లేదని చెప్పారు. రేవంత్ చంద్రబాబు పెంపుడు కుక్కఅని మండిపడ్డారు.అసెంబ్లీలోని టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. వందమంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తొక్కితే రేవంత్ 30 అడుగుల లోతుకు పోతాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కాలిగోటికి సరిపోడని, ముఖ్యమంత్రిపై మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ తెస్తేనే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అయ్యారని విమర్శించారు.

కాంగ్రెస్ అంటేనే జైలు పార్టీ, బెయిల్ పార్టీ అని ఎద్దేవా చేశారు. రేవంత్ తీరుపై ఆ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశనని చెప్పారు. ఆయనది ఐరన్ లెగ్ అని, ఏ పార్టీలో చేరితే అది నాశనమవుతుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడైనా మీటింగ్ పెట్టుకోవచ్చని, అయితే దళితబంధు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి పథకాలు వద్దని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అన్నీ చేసుంటే ఇప్పుడు మా అవసరం ఏమొచ్చేదన్నారు. రేవంత్ రెడ్డి.. చంద్రబాబు పెంపుడు కుక్క అని, మల్కాజిగిరిలో ఆయనకు చంద్రబాబు ఎంత డబ్బు పంపించిందో తనకు తెలుసునని వెల్లడించారు. గిరిజన ఎమ్మెల్యే సీతక్కతో చంద్రబాబు కాళ్లు మొక్కించాడని విమర్శించారు.

గెల్లు గెలుపుతో ఈటల పతనం ఖాయం: ఎమ్మెల్యే చల్లా

హన్మకొండ, ఆగష్టు 26:: హుజూరాబాద్‌లో గెల్లు శ్రీనివాస్ గెలుపుతో మాజీ మంత్రి ఈటల రాజేందర్ పతనం ఖాయమని కమలాపూర్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హుజూరాబాద్ ఉపఎన్నికల్లో భాగంగా ఆయన కమలాపూర్ మండలం అంబాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. హుజూరాబాద్‌లో గెల్లు గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే టీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు టీఆర్ఎస్ ప్రభుత్వంపై అపారమైన నమ్మకం ఉందని చెప్పారు. గెల్లు గెలుపుతో ఈటల పతనం ప్రారభమవుతుందని పేర్కొన్నారు. దళిత బంధు పథకం చారిత్రాత్మక నిర్ణయమని వెల్లడించారు. రాష్ట్రంలోని దళిత సోదరులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఉప సంహరించుకోవాలి

-రేవంత్ 48 గంటల దీక్షతో భయంతో గుండె ఆగిపోయిందా..
- మా పి సి సి అధ్యక్షునికి క్షమాపణ చెప్పు
-మంత్రిపై టూటౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేసిన సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి.. నాయకులు×

కరీంనగర్ ఆగష్టు 26:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర కార్మికశాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రాజ్యాంగం పై ప్రమాణం చేసింది మర్చిపోయి వీధి రౌడీ వలే పిచ్చి కుక్కలు కరచినట్టు మొరుగుతున్నాడని మల్లారెడ్డి అసలు మంత్రి నా..కంత్రినా అని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డిపై గురువారం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గంలోని మూడు చింతలపల్లిలో 48 గంటల దీక్ష చేపట్టిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో..జన ప్రవాహాన్ని చూసి బెదిరిపోయిన మల్లారెడ్డికి గుండె ఆగినంత పనైపోయిందని, కళ్లు తాగిన కోతిలా మంత్రి గా కొనసాగుతున్నాననే సోయి మార్చిపోయి మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ఖబర్దార్ మల్లారెడ్డి తక్షణమే రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఉప సంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మల్లారెడ్డిని తెలంగాణ లో అడుగడుగునా అడ్డుకొని, తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రౌడీలకు.. గుండాలకు.. అజ్ఞానులకు క్యాబినెట్ లో మంత్రులుగా స్థానం కల్పించిన అసమర్థుడు సీఎం కేసీఆర్ అని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వం పైనగాని.. మంత్రులపై గానీ, ఒక నిర్దిష్టమైన ఆరోపణ చేసినప్పుడు పార్లమెంటరీ విధానంలో ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంచి జవాబు ఇవ్వాలి కానీ ఇలా రోడ్డు రోమియో వలే మీడియా సమావేశంలో పిచ్చి కూతలు, బూతు పురాణం మాట్లాడటం సిగ్గుచేటని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించని మల్లారెడ్డికి మంత్రిగా కొనసాగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక యూనివర్సిటీ, వివిధ రకాల కళాశాలలకు చైర్మన్ గా ఉండి మల్లారెడ్డి విద్యార్థులకు ఇదే నేర్పుతున్నాడా అని ప్రశ్నించారు. సభ్య సమాజం మల్లారెడ్డిని ఛీ కొడుతున్నారని మండిపడ్డారు. మల్లారెడ్డి కబ్జా కోరు కాకపోతే వందల ఎకరాలు వేల కోట్లు ఎక్కడి నుండి వచ్చినయో చెప్పాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా.. సిటీ కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, ఉప్పరీ రవి, తాజోద్దిన్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, సయ్యద్ అఖీల్, దండి రవీందర్, మేకల నర్సయ్య, కొలిపాక సందీప్, యనమల మంజుల, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, లయీఖ్, సయ్యద్ ఖంరోద్దీన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, ఎజ్రా, రాంరెడ్డి, నిహాల్ అహ్మద్, దీకొండ శేకర్, రోళ్ళ సతీష్, కంకణాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

హైదరాబాద్ , ఆగష్టు 26:పేదింటి ఆడబిడ్డ పెండ్లికి నాగోల్‌లోని ఉప్పల ఫౌండేషన్ అపన్నహస్తం అందించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుంట్లూరు గ్రామానికి చెందిన బద్దం సత్యనారాయణ గౌడ్, జ్యోతి దంపతుల కుమార్తె ధనలక్ష్మి వివాహం ఇటీవల నిశ్చయమైంది. నిరు పేదలైన సత్యనారాయణ గౌడ్, జ్యోతి దంపతుల ఆర్థిక పరిస్థితిపై కొందరు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా దృష్టికి తీసుకెళ్లారు.

విషయాన్ని తెలుసుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా తన వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నాగోల్‌లోని తన నివాసంలో ధనలక్ష్మి వివాహానికి గాను పుస్తె, మెట్టెలు, చీర, గాజులు శ్రీనివాస్ గుప్తా, ఆయన సతీమణి ఉప్పల ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ ఉప్పల స్వప్న అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉప్పల ఫౌండేషన్ ద్వారా చేయూతనిస్తున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర కరాటే సంఘం చైర్మన్‌గా వసంత్ కుమార్

నియామకం పట్ల కరాటే మాస్టర్ లహర్షం

కరీంనగర్ ఆగష్టు 26:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కరాటేడో రాష్ట్ర సంఘానికి చైర్మన్ గా తమను నియమింపబడిన ట్టు ఒకినోవా సంస్థల అధినేత కె. వసంత్ కుమార్ గురువారం మీడియాకు వెల్లడించారు. మార్షల్ ఆర్ట్స్ రంగంలో తనకున్న సీనియారిటీని , గతంలో రాష్ట్ర కరాటే సంఘాలకు వైస్ చైర్మన్ అడ్వైజర్‌గా , ఉపాధ్యక్షునిగా పలు పదవులను విజయవంతంగా నిర్వహించిన అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని ఈ నియామకం జరిగినట్లు , ఈ పదవి వల్ల తనకు బాధ్యత పెరిగిందని రాష్ట్ర కరాటే సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని వసంత్ కుమార్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ వెంకటేశం, సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ నరేందర్ పలువురు సీనియర్ కరాటే మాస్టర్స్ షిహాన్ సి . రాజ్ , షిహాన్ రవీందర్ కుమార్, షిహాన్ సత్యశంకర్, షిహాన్ వి.రమేష్ , సెన్సాయి రాజిరెడ్డి , సెన్సాయి వేణుగోపాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. వసంత్ కుమార్ నియామకం పట్ల ఒకినోవా సంస్థల ఇన్‌స్ట్రక్టర్స్ , ప్రదీప్ కుమార్ , మొండయ్య ఎం. ఏ మన్నాన్, అల్లె రమేష్ , ఎం . లింగయ్య , పుల్లూరి శ్రీనివాస్ , శ్రీనివాస్ , ఎం.ఎ.బారి , బుర్ర ప్రవీణ్ , బుర్ర మానస , అనిల్ , మహేందర్ , వి.జి. స్వప్న , మాధురి , భూమేష్ , తిరుపతి , సంతోష్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు.

జూనియర్ కాలేజీ,ప్రైమరీ పాఠశాలను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్పర్సన్ మాధవి రాజు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1 న పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా వేములవాడ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ మరియు ప్రైమరీ పాఠశాలలు లోని మౌలిక సదుపాయాలను చైర్ పర్సన్ రామతీర్థ పు మాధవి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ స్కూల్స్ పునఃప్రారంభం అయ్యేసందర్భంగా విద్యార్థులకుఅవసరమైనటువంటి మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తరగతి గదులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడంతో పాటు కరోనా వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ పారిశుధ్య విభాగం వారితో స్కూల్ ప్రాంగణం , తరగతి గదులను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తున్నామని తెలియజేశారు.చైర్మన్ వెంట వైస్ చైర్మన్ మధు రాజేందర్ మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్ రావు స్థానిక కౌన్సిలర్స్ ముప్పిడి సునంద శ్రీనివాస్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు , ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భేషరతుగా మంత్రి మల్లారెడ్డి క్షమాపణ చెప్పాలి

-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి తక్షణమే రేవంత్ రెడ్డిపై చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలని వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మల్లారెడ్డి ని తెలంగాణలో అడుగడుగునా అడ్డుకుని తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి అన్నారు.గురువారం వేములవాడ పట్టణంలో ఆది శ్రీనన్న నివాసంలో విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గంలోని మూడుచింతలపల్లిలో 48 గంటల దీక్ష చేపట్టిన కాంగ్రెస్ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యాలతో జన ప్రవాహాన్ని చూసి బెదిరిపోయిన మల్లారెడ్డి గుండె ఆగినంత పనైపోయిందని అన్నారు . అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు మంత్రి మల్లారెడ్డి భూకబ్జాలు బయట పెడతా అన్న భయంతో మతిభ్రమించి మంత్రి మల్లారెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని ఆయన అన్నారు. స్థాయిని మరిచి మాట్లాడడం విడ్డూరంగా ఉందని. మీరు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ సైనికులు అందరం మంత్రి మల్లారెడ్డి తిరగనియమని వారన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, అరుణ్ తేజ చారి, బొజ్జ భారతి, చిలువేరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి ఉపాధ్యక్షులు వస్తాది కృష్ణ గౌడ్, రాగిరి నాగరాజు, గంటల ప్రకాష్, తదితరులు ఉన్నారు

ప్రతి ఒక్కరు వాక్సిన్ తీసుకోవాలి : చైర్మన్ మధు మోహన్

హైదరాబాద్ , ఆగష్టు 26:కరోనా మహామ్మారిని తరిమి కొట్టాలంటే వ్యాక్సిన్ తప్పనిసరిగా వేసుకోవాలని తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధుమోహన్ అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఫరిధిలోని దేవేందర్‌నగర్ కాలనీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాను సారంగా మొబైల్ వాక్సినేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. భారత గ్రామ నవ నిర్మాణ మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 800 మందికి వ్యాక్సినేషన్ వేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొవిడ్ కారణంగా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యయన్నారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కున్నదని తెలిపారు. కొవిడ్ తగ్గిందని ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. తప్పని సరిగా మాస్క్‌లు పెట్టుకోవాలన్నారు. భౌతిక దూరం పాటించాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్ , ఆగష్టు 26:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కరోనా కష్ట కాలంలోనూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు. గురువారం అంబర్‌పేట ఏకే ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ..ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు చేపట్టాలి

హైదరాబాద్ , ఆగష్టు 26: భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే రోజుల్లో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాగర్ రింగ్‌రోడ్డులో అలేఖ్య టవర్స్ నుంచి సాగర్ రింగ్‌రోడ్డు వరకు, సాగర్ రింగ్‌రోడ్డు నుండి చింతలకుంట వరకు నూతన స్కై వే ఓవర్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు.

సాగర్ రింగ్‌రోడ్డు నుంచి చింతలకుంట వరకు దాదాపు 200 ఫీట్ల రోడ్డు వెడల్పు చేయడం జరిగిందన్నారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న స్తంభాలు, ఇతర విభాగాలకు చెందిన పైప్‌లైన్‌లను పక్కకు జరిపించినట్లు వివరించారుఎ. ఎల్బీనగర్‌లో ట్రాఫిక్ చిక్కులు లేకుండా భవిష్యత్‌లో సాఫీ గా ప్రయాణం చేయడానికి పలు కీలకనిర్ణయాలు తీసకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శాంసన్, ప్రాజెక్ట్ డిప్యూటీ ఇంజినీర్ కార్తిక్, మణి హారిక, రమేష్‌బాబు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మాదిగలకు అన్యాయం

-మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల కో ఆర్డినేషన్-సుంకపాక దామోదర్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26:(నేటినిజం ప్రతినిధి): కేసిఆర్ ప్రభుత్వం అన్నిరంగాల్లో మాదిగలకు అన్యాయం చేస్తుందని పాలనా విధానం మార్చుకోవాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాజన్న జిల్లా కో ఆర్డినేటర్ సుంకపాక దామోదర్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి ప్రజాస్వామిక పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తీవ్రఅన్యాయం జరిగిందని, మొదటి వరుసలో ఉండి పోరాటాలు చేసింది మాదిగలు, జైలుకి వెళ్ళింది మాదిగలు, గజ్జెకట్టి ధూం ధాం చేసింది మాదిగలు, ప్రాణత్యాగాలకు వెనుకాడని మాదిగలని అటువంటి మాదిగలకు ఉదేశపూర్వకంగా అన్యాయం చేస్తున్నాడని దుయ్యబట్టారు. విద్యపరంగా పదవుల నియామకాల్లో కనీసం ఒక్కస్థానం కూడా ఇవ్వకుండా మాదిగ సమాజాన్ని అవమానించడని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎన్ పి ఎన్ సి చైర్మన్ సభ్యుల నియామకాల్లో, ఉన్నత విద్యమండలి చైర్మన్ నియామకాలతోపాటు విద్యరంగానికి సంబందించిన ఏ ఒక్క నియామకాల్లో కూడా మాదిగలకు అవకాశం కల్పించక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు జేఎన్ టీయూ రిజిస్ట్రార్గా మాదిగ ఉప కులానికి చెందిన ఒక అవకాశం వస్తే ఆగమేఘాల మీద ఉత్తర్వులతో రద్దు చేశారని గుర్తు చేశారు. తెలంగాణా యూనివర్సిటీకి కూడా రిజిస్ట్రార్ ఇవ్వాలిసింది ఉండగా కూడా ఇవ్వకుండాతీవ్ర అన్యాయం చేశారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం లో కూడా ఒక్క మాదిగకు కూడా చోటుకల్పిచకపోవడం మాదిగ సమాజం గమనిస్తుందని గుర్తుచేశారు రానున్నరోజుల్లో మాదిగలే తెరాస ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయడం ఖాయమని హెచ్చరించారు.

రుద్రవరం పాఠశాలలో శానిటేషన్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో సింగిల్ విండో చైర్మన్ కృష్ణదేవరాయలు ఆరోగ్య భద్రత విషయమై గురువారం హైపోక్లోరైట్ ద్రావణంతో శానిటేషన్ చేయించారు . పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించా రు . పాఠశాల తరగతి గదులను శుభ్రపరిచారు . ఈ సందర్భంగా కృష్ణ దేవరాయలుమాట్లాడుతూ సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నాయని , కరోనా వైరస్ పట్ల పలు జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది నియమ నిబంధనలను పదేపదే తెలపాలని సూచించారు . తల్లిదండ్రులు సైతం తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు . కరోనా వైరస్ తో అరికట్టేందుకు పాఠశాలలో తరచూ శానిటేషన్ చేయాలని తరగతి గదిని శుభ్రంగా ఉంచాలని , ప్రతి విద్యార్థి సైతం మాస్కు ధరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు . ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ,ఉపాధ్యాయుల బృందం గ్రామపంచాయ సిద్ధమైంది తదితరులు పాల్గొన్నారు

ఏపీలో నకిలీ చలానాల స్కాంను చేధించిన పోలీసులు

అమరావతి, ఆగష్టు 26:ఏపీలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నకిలీ చలాన్ల కుంభకోణం వెలుగుచూసింది. రాష్ట్రంలో అతిపెద్ద నకిలీ చలానా భాగోతం కృష్ణా జిల్లా మండవల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగింది.

సుమారు రూ.3.5 కోట్ల నకిలీ చలానాల బాగోతం మండవల్లిలో చోటుచేసుకుంది. రిజిస్ట్రేషన్ల శాఖలో నకిలీ చలానాల్లో జరిగిన స్కాంను కృష్ణా జిల్లా పోలీసులు చేధించారు.

వీటికి సంబంధించిన వివరాలను పోలీసులు గురువారం మధ్యాహ్నం మీడియాకు వివరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ చలానల్లో ఏడు కోట్ల 13 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్లు అధికారులు గుర్తించారు.

ఇప్పటివరకు మూడు కోట్ల 38 లక్షల అధికార యంత్రాంగం రికవరీ చేసింది. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 36 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నకిలీ చలానాల భాగోతం చోటు చేసుకుంది. అక్రమాలను అరికట్టడానికి ప్రతి రిజిస్టర్ కార్యాలయంలో ఇకనుంచి కొత్త సాఫ్ట్ వేర్ ప్రవేశపెట్టారు. ఇకనుంచి రిజిస్ట్రేషన్‌లన్నీ కొత్త సాఫ్ట్‌వేర్‌తోనే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు తేడా వచ్చిన మొత్తాన్ని రికవరీ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసింది. నకిలీ చలానా స్కాంలో బాధ్యులపై కేసులు నమోదు చేసి, క్రిమినల్ చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి

భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ సంబంధిత పర్యావరణ వ్యవస్థ కోసం తైవాన్ విస్ట్రాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

హైదరాబాద్ , ఆగష్టు 26: ఆప్టిమస్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సుమారు 1350 కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్న ఆదాయం 38,000 కోట్లకు పైగా మరియు బహుళ ఉత్పత్తి విభాగాలలో వచ్చే 3 నుండి 5 సంవత్సరాలలో సుమారు 11,000 మందికి ఉపాధిని అందిస్తుంది. మొబైల్ ఫోన్‌ల తయారీతో పాటు, ఈ కూటమి టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్‌లు, హీరబుల్స్ వేరబుల్స్, టెలికాం ఉత్పత్తులు, ఇండస్ట్రియల్ స్మార్ట్ మీటర్లు పరికరాలు మరియు ఆటోమోటివ్-ఇఎ ఉత్పత్తుల రూపకల్పన మరియు తయారీకి కూడా పని చేస్తుంది. ఈ కూటమి భారతదేశంలో డిజైన్ పర్యావరణ వ్యవస్థ విస్తరణపై దృష్టి పెడుతుంది. ప్రస్తుతం, మొబైల్ ఫోన్ తయారీ మరియు హార్డ్‌వేర్ తయారీ రెండింటికీ కలిగి ఉంది మరియు వచ్చే 3 నుండి 5 సంవత్సరాలలో దాని పెట్టుబడిని గణనీయంగా 1,350 కోట్లకు పెంచాలని యోచిస్తోంది. బహుళ ఉత్పత్తి విభాగాలలో సుమారుగా 38,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది, అదే సమయంలో వచ్చే 3 నుండి 5 సంవత్సరాలలో దాదాపు 11,000 సంఖ్యను చేరుకోవడానికి తన మానవ శక్తిని గణనీయంగా పెంచుతుంది. ఆప్టిమస్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో రెండు తయారీ కర్మాగారాలను కలిగి ఉంది, మొత్తం మిశ్రమ తయారీ సామర్థ్యం నెలకు సుమారు 2 మిలియన్ పరికరాలు. మరియు విస్ట్రాన్ కూటమి తైవానీస్ సాంకేతికతను ఆప్టిమైజ్ చేసిన ధర మరియు షేరింగ్‌తో ఒకే తాటిపై అందించగలదు. ఈ భాగస్వామ్యం ద్వారా, ఆప్టిమస్ మరియు విస్ట్రాన్ కార్పొరేషన్ సంయుక్తంగా యొక్క తయారీ సౌకర్యాల ద్వారా దేశీయ మరియు విదేశీ వినియోగదారులకు క్యాటరింగ్ అవకాశాలను అన్వేషిస్తాయి. కూటమిని ప్రకటిస్తూ, ఎ. గురురాజ్, ఆప్టిమస్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, "ఆప్టిమస్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో మేము మొబైల్ ఐటి ఉత్పత్తుల కోసం భారతదేశంలో ప్రపంచ స్థాయి సరఫరా గొలుసును సృష్టించడానికి గౌరవనీయులైన ఆత్మ-నిర్భర్ భారత్ పిలుపుకు గట్టిగా మద్దతు ఇస్తున్నాము. తయారీ మరియు సంబంధిత పర్యావరణ వ్యవస్థ మరియు విస్ట్రాన్ ఇండియాతో మా మైత్రి ఈ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు. భారతదేశం మరియు తైవాన్ రెండింటి ఉత్పాదక నైపుణ్యం మరియు సాంకేతిక నైపుణ్యం యొక్క వ్యూహాత్మక కలయిక భారతీయ ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థలో కొత్త శకానికి నాంది పలుకుతుంది మరియు వి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దృష్టిని సాకారం చేస్తుంది. భవిష్యత్తులో మా సామర్థ్యాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రకటించిన పథకాల్లో పాల్గొనడానికి కూడా మేము ఎదురుచూస్తున్నాము. డేవిడ్ షెన్, ప్రెసిడెంట్ , విస్ట్రాన్ స్మార్ట్ డివైజెస్, "ఆత్మ-నిర్భర్ భారత్ మరియు మేక్-ఇన్ ఇండియా గౌరవనీయులైన ప్రధాన మంత్రి దృష్టికి మద్దతుగా ఎలక్ట్రానిక్స్ టెలికాం కోసం భారతదేశంలో గ్లోబల్ డిజైన్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌ను రూపొందించడానికి విస్ట్రాన్ కట్టుబడి ఉంది. . అన్‌టాప్‌ను నెరవేర్చడానికి భారతదేశంలో ప్రపంచ స్థాయి డిజైన్ మరియు తయారీ మౌలిక సదుపాయాలు అవసరం.

IN THE COURT OF THE M.A.C.T-CUM-XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD
M.V.O.P. NO. 530 OF 2020
Between:
Mr. Aijaz .....Petitioner
And
Mr. Mohammed Wajid and others ..Respondents
To
1) Mr. Mohammed Wajid S/o. Mohd Naseerudin, Age: 27 years, Occ: Driver of Car Bearing No.TS 07UE 8828, H.No.17-9-217/4, Chowni Nade Ali Baig Saidabad, Hyderabad ...Respondents No1
2. Mr. Mohd. Ziya Ur Rahman, S/o. Mohd. Athiq Ur Rahman, Age: Major, Occ: Owner of Car Bearing No. TS 07UE 8828, R/o. Plot No.18, Royal Colony, Balapur, Saroor Nagar, R.R.Dist. ...Respondents No2
Whereas the above named Petitioners filed compensation petition against you and The United India Insurance Co. Ltd, for a sum of Rs.2,00,000/- for the accident caused by your vehicle Car bearing No.TS 07UE 8828, on 19-02-2020 at Mylardevpally ps Limites. The above case is posted to **08-09-2021.** You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined expate.
(BY ORDER OF THE Honble COURT)
C. VENU GOPAL REDDY
A.POORNA CHANDRA RAO
Advocates.
off: 2-4-120/18, Swaroop Nagar Uppal, Hyderabad
Ph: 9440431541

IN THE COURT OF THE M.A.C.T-CUM-XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD
M.V.O.P. NO. 533 OF 2020
Between:
Mr. K. Dinesh Kumar and others .....Petitioner
And
Mr. Shaik Sohail and others ..Respondents
To
1) Mr. Shaik Sohail, S/o. Abdul Razzak Shaik Age: 27 years, Occ: Driver of Hydraulic Crane No.TS 12EJ 0128, R/o. Plot No.33, N.L.B. Nagar, Shapur Nagar, Quthbullapur, Medchal Dist, Telangana. ...Respondents No.1
2. Mr. Md. Ameer Khan S/o. Md. Khaja Khan Age: Major, Occ: Owner of Hydraulic Crane No.TS 12EJ 0128, R/o. Plot No.18 Sy.No.22, Guntal Nagar, Vattapally, Falaknuma, Hyderabad ...Respondents No2
Whereas the above named Petitioners filed compensation petition against you and The Oriental Insurance Co. for a sum of Rs.15,00,000/- for the accident caused by your vehicle Hydraulic Crane bearing No. TS 12EJ 0128, on 10-03-2020 at RGI Airport ps Limites. The above case is posted to **08-09-2021.** You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined expate.
(BY ORDER OF THE Honble COURT)
C. VENU GOPAL REDDY
A.POORNA CHANDRA RAO
Advocates.
off: 2-4-120/18, Swaroop Nagar Uppal, Hyderabad
Ph: 9440431541

IN THE COURT OF THE M.A.C.T-CUM-XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD
**M.V.O.P. NO. 535 OF